# బిఆర్ఎస్ లో చేరిన కాంగ్రెస్ సర్పంచ్ సుధాకర్..

- రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ఖాళీ అవ్వడం ఖాయం.
- వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్



**వికారాబాద్, జూలై 18 ( తెలంగాణ దైలి న్యూస్ ) :** తెలంగాణ రాజకీయాల్లో సరికొత్త ట్రెండ్ నడుస్తోంది. సాధారణంగా ప్రతిపక్షం నుంచి అధికారపక్షంలోకి వలసలు ఉండటం చూస్తు ంటాం. కానీ వికారాబాద్ నియోజకవర్గంలో మాత్రం ఇందుకు భిన్నంగా అధికార కాంగ్రెస్ పార్టీ నుంచి ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీలోకి వలసల జోరు కొనసాగుతోంది. ?తాజాగా, కోట్ పల్లి మండలం బీరోల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ప్రస్తుత సర్పంచ్ మోముల సుధాకర్, తన 50 మంది అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెప్పారు. శుక్రవారం వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ సమక్షంలో గులాబీ తీర్థం పుచ్చుకు న్నారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన డాక్టర్ మెతుకు ఆనంద్, ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పటికీ, ప్రజా వ్యతిరేక విధానాల వల్ల క్షేత్రస్థాయి ప్రతినిధులు సైతం ఆ పార్టీని వీడి బిఆర్ఎస్ వైపు వస్తున్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ఖాళీ అవ్వడం ఖాయమని డాక్టర్ మెతుకు ఆనంద్ స్పష్టం చేశారు.

**- రేవంత్ రెడ్డి, స్పీకర్‌లపై నమ్మకం లేదు - సర్పంచ్**

రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఇన్ని రోజులైనా క్షేత్రస్థాయిలో ఎలాంటి అభివృద్ధి జరగడం లేదు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి పాలన మీద మాకు పూర్తిగా నమ్మకం పోయి ంది. అటు స్పీకర్ తీరు కూడా సరిగ్గా లేదు. అధికార పార్టీలో ఉ ండి కూడా ప్రజలకు సమాధానం చెప్పుకోలేని పరిస్థితి ఏర్ప డిం ది. అందుకే ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేసే బిఆర్ఎస్ పార్టీలో, మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్, నాయకత్వంలో చేరా లని నిర్ణయించుకున్నమని సర్పంచ్ మోముల సుధాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ రామచంద్రారెడ్డి, మాజీ సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు వెంకటేశ్ యాదవ్, ఎంకేపల్లి సర్పంచ్ రవి, కరీంపూర్ సర్పంచ్ సాదర్ పటేల్, మాజీ యూత్ ప్రెసిడెంట్ కొండల్ రెడ్డితో పాటు పలువురు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఓ వరం



- సర్పంచ్ సుగుణ సుందరి చిన్నయ్య
- లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**దోమ, జూలై 18 ( తెలంగాణ దైలి న్యూస్ ) :** ఆపదలో ఉన్న పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సిఎమ్ రిలీఫ్ ఫండ్) ఒక వరం లాంటిదని వికారాబాద్ జిల్లా దోమ మండలం కొత్తపల్లి గ్రామ సర్పంచ్ సుగుణసుందరి చిన్నయ్య అన్నారు. ?పరిగి ఎమ్మెల్యే ఆదేశాల మేరకు కొత్తపల్లి గ్రామానికి చెందిన ముగ్గురు లబ్ధిదారులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను శుక్రవారం సర్పంచ్ చేతుల మీదుగా గ్రామానికి చెందిన బట్టల పద్మమ్మరూ. 32,500, పల్లెర్ల శ్రీశైలం, రూ. 45,000,s ాురువ మల్లమ్మ, రూ. 32,000, మొత్తంరూ. 1,09,500, పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ సుగుణ సుందరి చిన్నయ్య మాట్లాడు తూ... నిరుపేదలు అనారోగ్యం బారిన పడి ప్రై వేట్ ఆసుపత్రుల్లో వైద్యం చేయించుకుని ఆర్థి కంగా ఇబ్బందులు పడుతున్న సమయంలో సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఊరటనిస్తుందని పేర్కొన్నారు. పరిగి శాసనసభ్యుల (ఎమ్మెల్యే) ప్రత్యేక చొరవ, ఆదేశాల మేరకు బాధితులకు ఈ చెక్కులను అందజేయడం జరిగిందని ఆమె తెలిపారు. నిరుపేదల సంక్షేమానికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని అన్నారు. ఈ కార్యక్ర మంలో పంచాయతీ కార్యదర్శి అరుణ, గ్రామ వార్డు సభ్యులు బొబ్బిలి చెన్నయ్య, బొంగు చిన్న బుగ్గయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు

# రైతులు ప్రత్యామ్నాయ పంటలే పండించాలి..

- తక్కువ నీటితో పండే పంటలే శ్రేయస్కరం
- వరి సాగును తగ్గించుకోవాలి - క్లస్టర్ ఏఈఓ చెన్నయ్య



**కుల్కచర్ల, జూలై 18 ( తెలంగాణ దైలి న్యూస్ ) :** ప్రస్తుత వానాకాలంలో వర్షభావ పరిస్థితులు నెలకొనే అవకాశం ఉన్నందున, రైతులు సాంప్రదాయ వరి సాగుకు దూరంగా ఉండి, తక్కువ నీటితో పండే ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని ముజాహిద్ పూర్ క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈఓ) చెన్నయ్య సూచించారు. శుక్రవారం గ్రామంలో రైతులకు ప్రత్యా మ్నాయ పంటల సాగుపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏఈఓ మాట్లాడుతూ.. ఎల్ నినో ప్రభావం వల్ల ఈ ఏడాది వర్షపాతం తక్కువగా నమోదయ్యే సూచనలు ఉన్నాయన్నారు. వికారాబాద్ జిల్లాలో నీటి లభ్యత తక్కువగా ఉండే పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, ఎక్కువ నీరు అవసరమయ్యే వరి సాగును వీలైనంత వరకు తగ్గించుకో వాలన్నారు. దీనికి బదులుగా తక్కువ నీటితో, తక్కువ పెట్టుబడితో లాభాలు ఇచ్చే ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులు మొగ్గు చూపాలని కోరారు.

**- అనుకూలమైన పంటలే పండించాలి..**

రైతులు తమ పొలాల్లో పత్తి, కంది, మొక్కజొన్నతో పాటు జొన్నలు, రాగులు, పెసర్లు, మినుములు, వేరుశనగ, ఆముదం, పొద్దుతిరుగుడు వంటి ఆరుతడి పంటలను సాగు చేసుకోవడం ద్వారా నష్టాల నుంచి గట్టెక్కవచ్చని ఆయన వివరించారు. అలాగే, పంటల సాగుకు ముందే రైతులు తమ పొలాల్లో భూసార పరీక్షలు చేయించుకుని, నేల స్వభావాన్ని బట్టి ఎరువులు వాడు కోవాలని సూచించారు. ?ఈ అవగాహన కార్యక్రమంలో నేల పరిరక్షణ స్వచ్ఛంద సేవకులు శ్రీనివాస్, కృషి సఖి సభ్యురాలు మాధవితో పాటు స్థానిక రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నీటి కరవుపై సమరం.. పంట మార్పిడే రైతుకు శరణం..



- వరిని వీడండి.. ఆరుతడిపై మొగ్గుచూపండి..
- ఎండిపోతున్న పొలాలు.. తక్షణ 'పోషక' చికిత్స తప్పనిసరి..
- చిగురాల్ పల్లిలో పంటలను పరిశీలించిన వ్యవసాయ అధికారులు

**పరిగి, జూలై 18 ( తెలంగాణ దైలి న్యూస్ ) :** ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో ఎల్ నినో ప్రభావం కారణంగా వర్షపాతం తగ్గి, పంటలు నీటి ఎద్దడికి (తేమ ఒత్తిడి) గురయ్యే ప్రమాదం ఉందని వ్యవసాయ అధికారులు హెచ్చరి స్తు న్నారు. ఈ క్లిష్ట పరిస్థితుల్లో రైతులు తీవ్ర న ష్టాల బారిన పడకుండా ఉండేందుకు వరి సా గును తగ్గించి, తక్కువ నీటితో పండే ప్రత్యా మ్నాయ ఆరుతడి పంటలను ఎంచుకోవాలని సూచించారు. పరిగి సహాయ వ్యవసాయ సంచాలకులు అరుణ ఆధ్వర్యంలో వ్యవసాయ బృందం చిగురాల్ పల్లి గ్రామంలోని పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, రైతులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి రజిత మాట్లాడుతూ.. రైతులకు పలు కీలక సూచనలు చేశారు. ఎల్ నినో పరిస్థితులు వ్యవసా యానికి పెద్ద సవా లుగా మారాయి. భూగర్భ జలాలు, జలా శయాలలో నీటి మట్టాలు వేగంగా తగ్గే అవకాశం ఉన్నందున రైతులు భారీ పెట్టు బడులు పెట్టి వరి సాగు చేసి నష్టపోవద్దు. తగినంత నీటి వసతి లేని ప్రాంతాల్లో వరి విస్తీర్ణాన్ని తగ్గించుకోవాలి. వరికి బదులుగా తక్కువ నీటితో పండే కంది (రెడ్‌గ్రామ్), మొక్క జొన్న, జొన్నలు, సజ్జలు వంటి ఆరుతడి పం టలను సాగు చేసుకోవడం ద్వారా వాతావరణ హెచ్చుతగ్గుల వల్ల వచ్చే నష్టాల నుంచి బయటపడ వచ్చు. రైతులు శాస్త్రీయ పద్ధతులు, సమయానుకూల పోషక పిచికారీ ద్వారా తమ పంటలను కాపాడుకోవాలి. ?నీటి ఎద్దడిని తట్టుకోవడానికి తక్షణ పోషక యాజమాన్యం వర్షాభావ పరిస్థితుల వల్ల పత్తి, మొక్కజొన్న, కంది వంటి సున్నితమైన పంటలు వాడి పోకు ండా తేమ ఒత్తిడిని తట్టుకోవడానికి ఈ క్రింది పిచికారీ పద్ధతులను పాటించాలని అధికారులు తెలిపారు. ?2% యూరియా ద్రావణం: లీటరు నీటికి 20 యూరియాను కలిపి పంటలపై పిచికారీ చేయడం వల్ల మొక్కలకు నత్రజని అంది, తేమ లేమిని తట్టుకునే శక్తి పెరుగ ుతుంది. ?1% పొటాషియం నైట్రేట్ (మల్టీ-కె): లీటరు నీటికి 10, పొటాషియం నైట్రేట్ కలిపి పిచికారీ చేయాలి. ఇది మొక్కలలో నీటి నియంత్రణను మెరుగుపరిచి, ఆకులు ఎండిపో కుండా కాపాడుతుంది. 19:19:19 (ఎన్.పి.కె) పిచికారీ: లీటరు నీటికి 5, నుండి 10 గ్రాముల 19:19:19 ఎరువును కలిపి పిచికారీ చేయడం ద్వారా పంటలకు అవస౯రమైన ప్రధాన పోషకాలు తక్షణమే అందు తాయి. ఈ పిచికారీలను ఉదయం లేదా సాయ ంత్రం వేళల్లో మాత్రమే చేపట్టాలి. దీనివల్ల మం దులు ఆకులపై ఎక్కువ సమయం ఉండి, మొక్కలకు గరిష్ట ప్రయోజనం చేకూరుతుంది. ఈ క్షేత్రస్థాయి పరిశీలన కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి విజయ్ గ్రామ రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దళిత రైతు భూమి ఆక్రమణపై నిష్పాక్షిక విచారణ జరపాలి..

- ఎస్సై భరత్ రెడ్డిని వెంటనే సస్పెండ్ చేయాలి..
- డీఎస్పీకి వ్యవసాయ కార్మిక, సీఐటీయూ,ప్రజా సంఘాల ఫిర్యాదు



**పరిగి, జూలై 18 ( తెలంగాణ దైలి న్యూస్ ) :** దళిత రైతు పట్టా భూమి ఆక్రమణ వ్యవహారంపై నిష్పాక్షిక విచారణ జరపాలి.. చన్ గోముల్ ఎస్సై భరత్ రెడ్డి, ని సస్పెండ్ చేయాలని పరిగి డీఎస్పీకి ప్రజా సంఘాల ఫిర్యాదు.?దళిత రైతుకు అన్యాయం చేస్తూ, ఏకపక్షంగా వ్యవహరించిన చన్ గోముల్ ఎస్సై భరత్ రెడ్డి పాత్రపై స్వతంత్ర విచారణ జరిపి, ఆయనను వెంటనే సస్పెండ్ చేయాలి. ఏసిఈ ట్రైర్స్ కంపెనీ దౌర్జన్యంగా ఆక్రమించిన 30 గుంటల భూమిపై సమగ్ర సర్వే జరిపించి, రైతుకు న్యాయం చేయాలన్నారు.బాధితుడు దళిత రైతు నర్సిములుపై అక్రమంగా నమోదు చేసిన కేసు ను ఉన్నతాధికారుల పర్యవేక్షణలో సమీక్షించి, రద్దు చేయాలని డిఎస్పి ని కోరిన ప్రజాసంఘాల నాయకులు, భూ ఆక్రమణ, అధికార దుర్వినియో గం, దళితుల హక్కుల ఉల్లంఘనపై జిల్లా స్థాయి అధికారులతో ప్రత్యేక విచారణ కమిటీ ఏర్పాటు చేయాలని ప్రజా సంఘాలు డిమాండ్ చేశారు. ఈ భూమిలో సుమారు 30 గుంటల మేరను ఏసిఈ ట్రైర్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ఆక్రమించింది. హద్దులు మార్చి, బలవంతంగా ప్రహరీ గోడ నిర్మించేందుకు ప్రయత్నిం చంగా రైతు నర్సిములు తన భూమిని కాపాడుకోవడానికి అధికారులను ఆశ్రయిస్తే... ఆయనకు న్యాయం చేయాల్సింది పోయి, రివర్స్‌లో బాధితుడిపైనే కేసునమోదు చేయడం తీవ్ర అన్యాయమని వివిధ ప్రజా సంఘాల నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంలో బాధితుడికి న్యాయం చేయాలని కోరుతూ పరిగి డీఎస్పీ శ్రీనివాస్, కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ?ఎం. వెంకటయ్య, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ?బుస చంద్రయ్య, అంబేద్కర్ సంఘం జిల్లా నాయకులు ?రమేష్ బాబు, సత్యయ్య, హబీబ్, కేశవులు, శ్రీనివాస్, నర్సిములు, గిరిజన, అవాజ్ సంఘాల నాయకులు. తదితరులు పాల్గొన్నారు.

# అనుమతులు లేని శ్రీ చైతన్య పాఠశాలపై చర్యలేవి..?

- విద్యార్థుల జీవితాలతో చెలగాటం మారతారా..
- విద్యాశాఖ అధికారుల వైఖరిపై తీవ్ర ఆగ్రహం
- అధికారుల తీరుపై ఎస్ఎఫ్ఐ నిప్పులు



**పరిగి, జూలై 18 ( తెలంగాణ దైలి న్యూస్ ) :** ప్రభుత్వ నిబంధనలను బేఖాతరు చేస్తూ, ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా 9, 10 తరగతులను నిర్వహిస్తున్న పరిగి మండల పరిధిలోని 'శ్రీ చైతన్య' పాఠశా లను వెంటనే సీజ్ చే యాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రాజు, సహాయ కార్యదర్శి చాకలి అనిల్ ఒక ప్రకటనలో విద్యాశాఖ అధికారుల వైఖరిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నాయకులు మాట్లాడుతూ, నిబంధనలను తుంగలో తొక్కి పాఠశాల యాజమాన్యం చేస్తున్న వ్యాపారాల వల్ల విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలో పడే ప్రమా దం ఉందని హెచ్చరించారు. ప్రైవేట్ స్కూళ్లకు తొత్తులుగా మా రిన ఎంఈఓ, డిఈఓ, విద్యార్థుల భవిష్యత్తును కాపాడాల్సిన విద్యాశాఖ అధికారులే చేతులెత్తేయడం సిగ్గుచేటు. అనుమ తులు లేని పాఠశాలపై ఫిర్యాదు చేయడానికి మండల విద్యాశాఖ అధి కారికి ఫోన్ చేస్తే... 'నాకు ఎటువంటి సంబంధం లేదు' అంటూ బాధ్యతారాహిత్యంగా సమాధానం ఇస్తున్నారు. ఇక జిల్లా విద్యా ధికారికి ఎన్ని సార్లు ఫోన్ చేసిన ఫోన్ ఎత్తడమే మానేశారు. ఈ అధికారులకు శ్రీ చైతన్య పాఠశాల యాజమా న్యంపై ఎందుకంత ప్రేమో అర్థం కావడం లేదు. వీరంతా ప్రైవేట్ సంస్థలకు తొత్తులుగా మారారా?" అని ఎస్ఎఫ్ఐ నాయకులు నిలదీశారు.

**- జిల్లా కలెక్టర్.. వెంటనే స్పందించాలి..**

అనుమతులు లేవని తెలిసినా చర్యలు తీసుకోకుండా విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్న యాజమాన్యంపై, వారికి సహకరిస్తున్న అధికారులపై జిల్లా కలెక్టర్ దీపక్ తివారి తక్షణమే స్పందించాలని వారు కోరారు. ఉన్నతాధి కారులతో విచారణ జరిపించి, నిబంధనల ప్రకారం 9, 10 తరగతులను సీజ్ చేయాలని, బాధ్యులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అక్రమాలకు పాల్పడే విద్యాసంస్థలను ఎట్టిపరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని, విద్యార్థుల పక్షాన పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పరిగి డివిజన్ కమిటీ సభ్యులు చరణ్, అనిల్, రోహిత్, అరవింద్, ప్రేమ్, శివ, సాయి, సచిన్ తదితరులు పాల్గొన్నారు.

# మోకాళ్ల నొప్పులు, కీళ్ల నొప్పులు తగ్గాలంటే తినాల్సింది వాల్‌నట్స్, ఎందుకో తెలుసా?



మోకాళ్ల నొప్పి వచ్చిందంటే చాలామంది ముందుగా ఏ మందులు వాడాలి, ఏ డాక్టర్‌ని కలవాలి అనే ఆలోచిస్తారు. కానీ చిన్న చిన్న ఇంటి చిట్కాలు పాటించడం, రోజువారీ ఆహారంలో కొన్ని పోషకాలు అధికంగా ఉండే పదార్థాలను చేర్చడం కూడా కీళ్ల ఆరోగ్యానికి మేలు జరుగుతుందని చాలా తక్కువ మంది ఆలోచిస్తారు. అలాంటి సూపర్‌ఫుడ్స్‌లో వాల్‌నట్స్ ఒకటి. చిన్న గుప్పెడు వాల్‌నట్స్‌లో ఉండే ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లు, యాంటీఆక్సిడెంట్లు, మినరల్స్ శరీరంలో ఇన్ఫ్లమేషన్‌ను తగ్గిస్తాయి, కీళ్ల ఆరోగ్యాన్ని రక్షిస్తాయని కొన్ని అధ్యయనాలు సూచిస్తున్నాయి.గతంలో వయసు మీదపడిన వారికి కీళ్ల నొప్పులు, మోకాళ్ల నొప్పులు బాధించేవి. అయితే ఈ రోజుల్లో చిన్న వయసు వారు కూడా మోకాళ్ల నొప్పుల కారణంగా బాధడుతున్నారు. అధిక బరువు, ఎక్కువసేపు కూర్చుని పనిచేయడం, వ్యాయామం లేకపోవడం, ఆస్టియోఆర్థరైటిస్, పాత గాయాల కారణంగా ఈ సమస్య వచ్చే అవకాశం ఉంది. వర్షాకాలంలో తేమ, చల్లదనం కారణంగా మోకాళ్ల నొప్పులు ఇంకా బాధిస్తాయి. ఈ నొప్పులను తగ్గించుకోవడానికి కొన్ని ఇంటి చిట్కాలు పాటించడంతో పాటు మన ఆహారంలో కూడా కొంత మార్పు చేసుకుంటే మంచిదని నిపుణులు అంటున్నారు.మీ డైట్‌లో వాల్‌నట్స్ తరచూ తీసుకుంటే కీళ్ల ఆరోగ్యానికి మేలు జరుగుతుందని అంటున్నారు. వాల్‌నట్స్‌లోని ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్, యాంటీఆక్సిడెంట్స్, పాలీఫీనాల్స్, మెగ్నీషియం వంటి పోషకాలు శరీరంలో ఇన్ఫ్లమేషన్ తగ్గించడానికి, కీళ్ల ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి, కీళ్ల వాపును తగ్గించడానికి తోడ్పడతాయని కొన్ని అధ్యయనాలు సూచిస్తున్నాయి. ఈ నేపథ్యంలో మోకాళ్ల నొప్పులు తగ్గడానికి పాటించాల్సిన ఇంటి చిట్కాలు, తినాల్సిన ఆహార పదార్థాల గురించి పేర్కొంది.

# చేపలు ఫ్రెష్‌గా ఉన్నాయా లేదా ఐస్‌లో ఉంచినవా గుర్తించే సింపుల్ టెక్నిక్స్!



చేపల కూర రుచిగా రావాలన్నా, దాంట్లోని పోషకాలు మన శరీరానికి అందాలన్నా మనం కొనే చేపలు ఖచ్చితంగా తాజాగా ఉండాలి. కానీ నేటి మార్కెట్లో నిల్వ ఉంచిన చేపలను కూడా అప్పుడు పట్టినట్లు రంగులు, రసాయనాలు అద్ది విక్రయిస్తున్నారు. ఇలాంటి నకిలీ తాజాదనాన్ని నమ్మి కొంటే డబ్బులు వృథా కావడమే కాకుండా అనారోగ్యం పాలయ్యే ప్రమాదం ఉంది. అందుకే కేవలం వ్యాపారుల మాటలను నమ్మకుండా, కొనుగోలుదారుగా మనమే స్వయంగా పరీక్షించడం నేర్చుకోవాలి.ఆదివారం వచ్చిందంటే చాలు నాన్‌వెజ్ ప్రియుల ఇళ్లలో చేపల కూర ఘుమఘుమలాడాల్సిందే. అయితే మార్కెట్‌కు వెళ్లినప్పుడు చాలా మంది తాజా చేపలను ఎలా గుర్తించాలో తెలియక అయోమయానికి గురవుతుంటారు. ఐస్ బాక్సుల్లో రోజుల తరబడి నిల్వ ఉంచిన చేపలను కొని మోసపోతుంటారు. రసాయనాలు చల్లి పెంచిన చేపలను తినడం వల్ల ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం కూడా ఉంది. అందుకే చేపలు కొనేటప్పుడు కొన్ని చిన్నపాటి చిట్కాలు పాటిస్తే నాణ్యమైన వాటిని సులభంగా ఎంచుకోవచ్చనిఅధ్యయనం పేర్కొంది. ఈ నేపథ్యంలో చేపల తాజాదనాన్ని కనిపెట్టే కొన్ని అద్భుతమైన మార్గాలు తెలుసుకుందాం..చేపల తాజాదనాన్ని చెప్పే మొదటి భాగం కళ్లు. తాజా చేపల కళ్లు స్పష్టంగా, ప్రకాశంతంగా, బయటకు ఉబ్బినట్లు ఉంటాయి. ఒకవేళ కళ్లు లోపలికి పోయి, తెల్లగా లేదా మసకగా మారితే అది తాజా చేప కాదు అని అర్థం. కాబట్టి కళ్లు మెరుస్తున్న చేపలను ఎంచుకోవాలి. ఇలాంటి చేపలు రుచిగా కూడా ఉంటాయి. ఎప్పుడో పట్టి ఐస్‌లో నిల్వ చేసిన చేప లు బాగుండవు.చేపల తల భాగం పక్కన ఉండే మొప్పలను తెరిచి చూడాలి. తాజా చేపల మొప్పలు ముదురు ఎరుపు లేదా గు లాబీ రంగులో ఉంటాయి. అవి ఎండిపోయినట్లు లేదా గోధుమ, నలుపు రంగులోకి మారితే ఆ చేపలు నిల్వ ఉంచినవని అర్థం. మొప్పలు జిగటగా లేకుండా స్వచ్ఛంగా ఉండటం తాజాదనానికి నిదర్శనం. కాబట్టి కొనే ముందు మొప్పల రంగును తప్పక పరీక్షించండి.తాజా చేపల చర్మం మెరుస్తూ, జిగట లేకుండా గట్టిగా ఉంటుంది.

